చంద్రబాబుని కలిసిన బీద రవిచంద్ర

నెల్లూరు డిసెంబర్ 10, ప్రభాతవార్త వైద్యం అమరావతి ఉండవల్లి లోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చాంబర్లో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్ తోపాటు, మాజీ శాసనమండలి సభ్యుడు మంతెన సత్యనారాయణ రాజులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు కాసేపు పలు అంశాలపై వారితో చర్చించారు.

రామానాయుడుతో భేటీ అయిన సోమిరెడ్డి

నెల్లూరు డిసెంబర్ 10,ప్రభాతవార్త వైద్యం అమరావతి ఉండవల్లిలోని సచివాలయంలో మంగళవారం రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడితో, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ, సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భేటీ అయ్యాడు. సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునికీకరణ, డేగపూడి బండేపల్లి కాలువ, కనుపూరు కెనాల్ పనులకు నిధులు మంజూరు చేసి త్వరితగతినపనులు చేపట్టాలని సోమిరెడ్డి నిమ్మల రామానాయుడిని కోరారు. ఆయనతోపాటు కులారి నాగేంద్రప్రసాద్ బొమ్మిరెడ్డి సురేంద్ర లో ఉన్నారు.

అన్నకి శుభాకాంక్షలు తెలిపిన తమ్ముడు

నెల్లూరు డిసెంబర్ 10, ప్రభాతవార్త : ఉండవల్లిలోని అసెంబ్లీ ప్రాంగణంలో రాజ్యసభ సభ్యుడుగా బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య, సానా సతీష్ లు నామినేషన్ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరితో కలసి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అన్న మస్తాన్ రావుకి శుభాకాంక్షలు తెలిపారు.

బీదకు అభినందనలు తెలిపిన కావలి ఎమ్మెల్యే

కావలి, డిసెంబర్10 ప్రభాతవార్త అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం జరిగిన నామినేషన్ల ప్రక్రియలో రాజ్యసభకు నామినేషన్ వేసిన బీద మస్తాన్‌రావుకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాజ్యసభ స్థానాలకు కూటమి అభ్యర్థులు బీద మస్తాన్‌రావు, సానా సతీష్, ఆర్.కృష్ణయ్యలు నామినేషన్లు దాఖలుచేశారు. మూడు పార్టీల మంత్రులు, ఎమ్మెల్యేలతో కావలి ఎమ్మెల్యే దగుమాటి పాల్గొని అభినందనలు తెలిపారు.

ప్రపంచ టాయిలెట్ దినోత్సవ ముగింపు కార్యక్రమం

నెల్లూరు అర్బన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త మరుగుదొడ్లను వినియోగించుకోవడం గ్రామీణ ప్రజల గౌరవంతో పాటు ఆరోగ్యవంతమైన జీవితాలకు ఆధారమవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ తెలిపారు.ప్రపంచ టాయిలెట్ దినోత్సవ ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ముందుగా ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఇ వెంకట రమణ కార్యక్రమ ఉద్దేశం గురించి వివరించారు. వ్యక్తిగత, సామాజిక మరుగుదొడ్ల వినియోగంపై నవంబర్ 19 నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు జిల్లాలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మరుగుదొడ్లను వినియోగించుకోవడం గ్రామీణ ప్రజల గౌరవాన్ని ముఖ్యంగా మహిళల గౌరవాన్ని కాపాడటమే కాకుండా ఆరోగ్యపరంగా వారి జీవితాల్లో పెనుమార్పులకు కారణమవుతుందన్నారు. పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్ కు మరుగుదొడ్ల వినియోగం పునాది లాంటిదన్నారు. జిల్లాలో బహిరంగ బహిర్భూమికి ఎవరూ వెళ్లకూడదనే లక్ష్యంతో ఉండాలన్నారు. సామాజిక మరుగుదొడ్లను కేవలం నిర్మించడంతోనే సరిపోదని వాటిని సక్రమంగా ఉపయోగిస్తేనే లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ మరుగుదొడ్ల లబ్ధిదారులను, ఉత్తమ సామాజిక శానిటరీ కాంప్లెక్స్‌లకు పురస్కారాలు అందజేశారు. ఉత్తమ పురస్కారాలు పొందిన వారు గ్రామంలోని మిగతా వారికి ఇదే రకమైన స్ఫూర్తిని అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పి సిఇఒ విద్యారమ ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలి
-మేయర్ స్రవంతిజయవర్ధన్

నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 10, ప్రభాతవార్త : నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో మంగళవారం ఉదయం స్థానిక 13 వ డివిజన్ లోని గ్యాస్ గోడౌన్, గౌడ్ హాస్టల్ సెంటర్ పరిధిలోని ప్రాంతాలలో మేయర్ స్రవంతిజయవర్ధన్ స్థానిక 13వ డివిజన్ కార్పొరేటర్ నాగార్జునతో కలిసి పారిశుధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ 13వ డివిజన్ లో పారిశుధ్య , అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రావడం జరిగిందని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ, డివిజన్లలో కూడా ఎక్కడా పారిశుద్యం లోపం లేకుండా నిర్వహించాలి సంబంధించిన అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మురికినీరు నిల్వ లేకుండా చూసుకోవడంతో పాటు అవసరం అయినా ప్రాంతాల్లలో ఆయిల్ బాల్స్, వర్గర్స్ వెళ్లలేని ప్రదేశాలలో డ్రోన్స్ తో కూడా పిచికారీ చేసేవిధంగ పారిశుద్య పనులు నిర్వహిస్తున్నామన్నారు. గతం లో వచ్చిన వర్షానికి రోడ్ కుంగిపోయిందని స్థానికులు అడగడం జరిగింది. వెంటనే ఆ రోడ్డు పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. స్థానికంగా రెండు పార్కులలో వాకింగ్ ట్రాక్,గ్రీనరి పనులు అసంపూర్తి గా ఉన్నాయని, వాటిని మేయర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆ పనులు పూర్తిచేసేందుకు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు శేషయ్య, శంకర్ రెడ్డి, ఊటుకూరు చైతన్య, నిలిమ్ కుమార్, కృష్ణ, ప్రతాప్, మనోజ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

"స్మార్ట్ స్ట్రీట్ బజార్" ల ఏర్పాటుకు ప్రణాళికలు: కమిషనర్ సూర్యతే

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 10,ప్రభాతవార్త : పట్టం ప్రాంతంలోని వీధి వ్యాపారుల సంక్షేమానికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్దేశాల మేరకు నగరంలో ప్రయోగాత్మకంగా "స్మార్ట్ స్ట్రీట్ బజార్" ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలియజేశారు. టౌన్ వెండింగ్ కమిటీ చైర్మన్ అధ్యక్షునిగా కమిషనర్ ఆధ్వర్యంలో సభ్యులతో సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని వీధి వ్యాపారులకు మెరుగైన జీవనోపాధి వసతులు కల్పించేందుకు పట్టణ పురపాలక శాఖా మంత్రి డాక్టర్. పి.నారాయణ ఆలోచనల మేరకు స్థానిక సత్యనారాయణ పురం మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతంలో 200 దుకాణాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. మూవబుల్ కంటైనర్ లలో ఒక కంటైనర్ లో 4 షాపుల నిర్మాణం, సోలార్ విద్యుత్ కనక్షన్లు, ప్రాంగణంలో ఆహ్లాదకరమైన పచ్చదనం, పార్కింగ్ సౌకర్యం, కంటైనర్లపై కూర్చుని ఆహార పదార్థాలు తినే హోటల్ లాంటి సౌకర్యం, ఉచిత వైఫై సౌకర్యం, సెల్ఫీ పాయింట్ నిర్మాణం , త్రాగునీరు,మరుగుదొడ్లు, అందమైన వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేనున్నామని వివరించారు.కంటైనర్ లో ఒక దుకాణం పొందేందుకు మెప్మా విభాగం ద్వారా 2 లక్షల రూపాయలను రుణం అందించనున్నామని తెలిపారు. పబ్లిక్ నోటిఫికేషన్ ద్వారా ఔత్సాహిక వ్యాపారస్తులు దరఖాస్తులు చేసుకోవచ్చని, పూర్తి వివరాలను త్వరలో తెలియజేస్తామని కమిషనర్ తెలిపారు. వీధి వ్యాపారుల ఆర్థిక అభివృద్ధి, భద్రతల కోసం రూపొందించిన టౌన్ వెండింగ్ కమిటీ ద్వారా అవసరమైన అన్ని చర్యలను వేగవంతంగా పూర్తి చేసి ప్రాజెక్టును త్వరగా అందుబాటులోకి తేవాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ నందన్, మెప్మా పి.డి రాధమ్మ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్ రావు, టి.పి.అర్.ఓ బాలకృష్ణ, ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు, ట్రాఫిక్ పోలీసు విభాగం అధికారులు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, డిసెంబర్ 10 ప్రభాతవార్త : మండలం లోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 2988 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తి సామర్థం 78 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయంలో 72.603 టీఎంసీల నీరు నిల్వ ఉంది.యస్.యాఫ్.సీ కి 150, యన్.ఎఫ్.సి కి 500,, పెన్న డెల్టా 2550 , కండలేరు వరద కాలువకు 1200 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.ప్రస్తుతం 99.843 మీటర్లు మేర నీటి మట్టం నమోదైనట్లు జలాశయం అధికారులు తెలిపారు.

మెట్టప్రాంతానికి సోమశిల జలాలు తీసుకొచ్చేందుకు కృషి

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మర్రిపాడు డిసెంబర్ 10 ప్రభాతవార్త ఆనం సంజీవరెడ్డి సోమశిల హైలెవల్ కెనాల్‌ని పూర్తి చేసి మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలానికి సోమశిల జలాలు తీసుకొచ్చేందుకు దృఢ సంకల్పంతో పనిచేస్తున్నామని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఉద యం మర్రిపాడు మండలంలోని పొంగూరు రిజర్వాయర్‌ను రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికా రులతో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తు 2026 మార్చిలోగా ఆనం సంజీవరెడ్డి సోమశిల హైలెవల్ కెనాల్ మొదట విడత పనులను పూర్తి చేసి పడమటి నాయుడుపల్లి,పొంగూరు ఇసుకపల్లి, పెగళ్ళపాడు రిజర్వాయర్ పనులను పూర్తిచేసి సోమశిల జలాలను తరలించేందుకు చర్యలు చేపట్ట నున్నట్లు మంత్రి తెలిపారు.ఈ ప్రాంతంలో గత పది సంవత్సరాలుగా పనిచేసిన పాలకులు ఈ రిజర్వాయర్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మంత్రి విమర్శించారు.గతప్రభుత్వంలో ఈ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానంమేరకు సోమశిల పర్యటన వచ్చిన ముఖ్యమంత్రి శ్రీనారాచంద్రబాబునాయుడు హైలెవెల్ కెనాల్ పనులకు నిధులను మంజూరు చేసి పనులుప్రారంభిచమని ఆదేశాలు ఇచ్చారని,ఈ సందర్భంగా రైతాంగం తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.సుమారు 11 సంవత్సరాల తర్వాత తిరిగి రిజర్వాయర్ పనులను మొదలు పెట్ట నుండడంతో ఈ ప్రాంత రైతాంగంలో ఆశలు చిగురిస్తున్నాయని వారి కలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని మంత్రితెలిపారు. సోమశిల జలాశయం నుండి 5టిఎంసిల నీటిని పొంగూరు రిజర్వాయర్‌కు విడుదల చేయాలని రైతులు పదేపదే విజ్ఞప్తి చేశారని వారి విజ్ఞపులన్నీ పరిష్కారమయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. గతంలో 1680 కోట్లతో ఆనం సంజీవరెడ్డి సోమశిల హైలెవల్ కెనాల్ ప్రాజక్టు మంజూరు చేశారని,60 శాతం పనులు పూర్తి అయ్యాయయని,కొంతమేర భూసేకరణ కూడా జరిగిందని అన్నారు.సంక్రాంతి నుండి పనులు పూర్తి స్థాయిలో మొదలు పెట్టేందుకు అధికారులు సిద్ధమౌతున్నారని మంత్రి స్పష్టం చేశారు. పొంగూరులో 1300 ఎకరాల భూసేకరణలో చాలా వరకు పూర్తి అయిందని ,238 ఎకరాలు మాత్రమే చూసేకరణ చేయాల్సి ఉందన్నారు. త్వరలోనే చుక్కల భూములు,ఇతర భూ సమస్యలను పరిష్కరించి భూసేకరణ వేగవంతం చేస్తామన్నారు. అలాగే వెలుగొండ రెండ టన్నెల్ కూడా పూర్తి అయితే ఉదయగిరి,ఆత్మకూరు, పరిధిలోని సుమారు 44 వేల ఎకరాలకు సాగునీరు లభిస్తుందని, ఏఎన్ఆర్ హై లెవెల్ కెనాల్,వెలుగొండ ప్రాజక్టులు పూర్తి అయితే మెట్ట ప్రాంత ప్రజలు తాగు,సాగు నీటి కష్టాలు తొలగి ఆ ప్రాంతమంతా సస్యశ్యామల మౌతుందని మంత్రి ఆకాంక్షించారు. ఇది రైతు ప్రభుత్వమని రైతులకు అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. తొలుత ఇరిగేషన్ శాఖ అధికారులతో మంత్రి భూసేకరణ, ని ధులు విడుదల పలు అంశాలపై చర్చించారు. ఇరిగేషన్ ఎస్ఈ రాధాకృష్ణమూర్తి, స్పె షల్ డిప్యూటి కలెక్టర్ శీనా నాయక్, ఇరిగేషన్ ఈఈలు, శ్రీనివాసరావు,ఆర్ వెంకటేశ్వర్లు, డిఇ వెంకటేశ్వర్లు, రైతులు,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలపై ఎంపీ వేమిరెడ్డి దృషి

కేంద్ర పంచాయితీరాజ్ శాఖ, మత్స్య, పశుసంవర్ధక పాడిపరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌తో భేటీపైదేరుకు ఇరువైపులా డ్రెడ్జింగ్, రివిట్‌మెంట్ పనులు చేపట్టండి

పొన్నపూడి పాతూరు గ్రామంలో ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేస్తే 6 వేల మందికి మేలు

మత్స్యకారులకు డీప్‌సీ బోట్ల కొనుగోలుకు సహకరించాలని వినతి

నెల్లూరు రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ జిల్లాలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ, మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌తో భేటీ అయి జిల్లాలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. మంగళవారం కేంద్రమంత్రికి ఆయన కార్యాలయంలో ఎంపీ వేమిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్‌వై) కింద, మత్స్యకార సమాజం యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు లోతైన సముద్రపు చేపల వేట నౌకల కొనుగోలుకు మద్దతు కోసం పథకం ప్రవేశపెట్టబడిందన్నారు. అయితే నెల్లూరు జిల్లాల సాంప్రదాయ మత్స్యకారులకు గణనీయమైన ప్రాముఖ్యత ఉన్న నేపథ్యంలో పథకం కింద ప్రస్తుతం ఉన్న నిబంధనలు సవాలుగా మారాయన్నారు. ప్రత్యేకంగా యూనిట్ ధర, సబ్సిడీ, మెరుగైన ఉత్పాదకత, ఆదాయం కోసం తమ నౌకలను అప్‌గ్రేడ్ చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం, డీప్ సీ ఫిషింగ్ నౌకల యూనిట్ ధర రూ.120 లక్షలు, ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీ రూ.72.00 లక్షలు (60), ఓసి, బిసిలకు సబ్సిడీ సబ్సిడీ రూ.48 లక్షలు (40)గా ఉందన్నారు. అయితే సాంప్రదాయ మత్స్యకారులు ఇంత ఆర్థిక భారాన్ని మోసే స్థితిలో లేరని చెప్పారు. అలాగే బోగోలు మండలం జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభించిన నేపథ్యంలో పెద్ద ఓడలకు బదులుగా సులభమైన నిర్వహణ, తక్కువ ఖర్చుతో కూడిన మధ్య తరహా బోట్లను అందించాలని కోరారు. అలాగే మత్స్యకారులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ప్రస్తుతం ఇస్తున్న 40 సబ్సిడీ సరిపోదని వివరించారు. గతంలో బ్లూ రివల్యూషన్ లేదా ఫిషరీస్ డెవలప్‌మెంట్ స్కీమ్స్ (పిడిఎస్) కింద సబ్సిడీ 60 నుండి 75 వరకు ఉండేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సబ్సిడీ భాగాన్ని 40 నుండి 60 వరకు పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అలాగే డీప్‌సీ బోట్ల యూనిట్ ధరను రూ. 120 లక్షల నుండి రూ. 60 లక్షలకు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. పొన్నపూడి పాతూరు గ్రామంలో ఫిషింగ్ జెట్టీ మంజూరుకు ప్రతిపాదన. అలాగే విడవలూరు మండలం పొన్నపూడి పాతూరు గ్రామం వద్ద ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేయాలని ఎంపీ వేమిరెడ్డి కేంద్రమంత్రిని కోరారు. చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లేందుకు ఉపయోగపడే పైదేరు వాగు సముద్ర ముఖద్వారం వద్ద పూడిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. దీంతో విడవలూరు మండలం రామచంద్రాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఏడు గ్రామాల ప్రజల జీవనోపాధి లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో పొన్నపూడి పాతూరు గ్రామం వద్ద మత్స్యకార జెట్టీని నిర్మించి మండలంలో నడుస్తున్న 370 బోట్లకు బెర్తింగ్ సౌకర్యం కల్పించాల్సి ఉందన్నారు. ఈ జెట్టీ ఏర్పడితే తుఫానుల సమయంలో పడవలను రక్షించడమే కాకుండా చేపల ల్యాండింగ్‌లను అన్‌లోడ్ చేయడానికి సురక్షితమైన ప్రాంతంగా మారుతుందన్నారు. అలాగే ప్రాజెక్ట్ పైదేరు వెంట ఉన్న 12 గ్రామాల్లో నివసిస్తున్న 1750 కుటుంబాలకు చెందిన సుమారు 6000 మంది మత్స్యకారులకు నేరుగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. జెట్టీ ఏర్పాటుకు సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పైదేరుకు ఇరువైపులా డ్రెడ్జింగ్ మరియు రివిట్‌మెంట్ పనులు చేపట్టండి..పైదేరు వాగు పొన్నపూడి పాతూరు గ్రామ సమీపం నుంచి 2 కిలోమీటర్ల మేర ప్రయాణించి సముద్రంలో కలుస్తుందని, ఈ కలిసే ప్రాంతం శాశ్వతంగా పూడిపోవడంతో స్థానిక మత్స్యకారులు తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. దాంతో మత్స్యకారులు ప్రస్తుతం ఇస్కపల్లి మీదుగా సముద్రంలోకి ప్రవేశించడానికి 6 కి.మీ.ల అదనపు దూరం ప్రయాణించవలసి వస్తోందని చెప్పారు. ఈ నేపథ్యంలో సముద్ర ముఖద్వారాన్ని శాశ్వతంగా తెరిచేందుకు పైదేరు కు ఇరువైపులా డ్రెడ్జింగ్, రివిట్‌మెంట్ పనులు అవసరమని వివరించారు. డ్రెడ్జింగ్, రివిట్‌మెంట్ పనులు పూర్తయితే మత్స్యకారుల విలువైన ప్రయాణ సమయం ఆదా అవడంతో పాటు జీవనోపాది మెరుగుపడుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో తన ప్రతిపాదనలను పరిశీలించి సంబంధిత అధికారులకు ముందస్తు అధ్యయనాన్ని నిర్వహించేలా ఆదేశించాలని మంత్రిని కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రతిపాదనపై స్పందించిన కేంద్రమంత్రితప్పకుండా పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక మత్స్యకారుల జీవనోపాదికి తప్పకుండా ప్రాధాన్యమిచ్చేలా కృషి చేస్తామని వివరించారు.

అట్టహాసంగా కృష్ణచైతన్య విద్యాసంస్థల స్పోర్ట్స్‌మీట్

క్రీడా జ్యోతిని వెలిగించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు,డిసెంబరు10 ప్రభాతవార్త-విద్య కృష్ణచైతన్య జూనియర్ కళాశాలల గేమ్స్, స్పోర్ట్స్ మీట్ మంగళవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా విద్యాసంస్థల ఫౌండర్, తూర్పురాలయసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కోఫౌండర్, చైర్మన్ ఆర్‌వి.కృష్ణారెడ్డి,విద్యాసంస్థల డైరెక్టర్ పర్వతరెడ్డి రానాప్రమోద్‌రెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వల గావించి క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫౌండర్స్ మాట్లాడుతు తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చదువుతోపాటూ క్రీడలు, సామాజిక చైతన్యం, పోటీ పరీక్షలు వంటి వాటిలో ఉత్తమ శిక్షణ ఇవ్వటం జరగుతుందన్నారు. క్రీడల్లో పాల్గొనటం వలన శారీరక, మానసిక దృఢత్వం,ఉల్లాసం లభిస్తాయన్నారు. గత 26 సంవత్సరాలుగా తమ విదా్యసంస్థల్లో విద్యార్థులకు అత్యల ్ప ఫీజులతో ఉత్తమమైన చదువును అందిస్తూ అందరి ఆదరాభిమానాలు అందుకోవటం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటూ క్రీడల్లోకూడా పాల్గొనాలన్నారు. ఇందుకోసం గత మూడురోజులుగా తమ విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించటం జరిగిందన్నారు. అలాగే తమ విద్యార్థులు చాలా మంది రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయస్థాయి పోటీల్లో విజేతలుగా నిలవటం విద్యాసంస్థలకే గర్వకారణమన్నారు. క్రీడల్లో రాణించేవారు అన్నీ రంగాల్లో మరుగా ఉంటారని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సర్వసాదారణమని , ఓడిన వారు రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలని సూచించారు. క్రీడా పోటీల నిర్వహణకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ రాణాప్రమోద్‌రెడ్డిలు క్రికెట్ ఆడి విద్యార్థులను ఉత్సాహ పరిచారు. అనంతరం విద్యార్థులకు కబడ్డీ, కోకో, క్రికెట్,వాలీబాల్, ఫుట్‌బాల్,చెస్,క్యారమ్స్,తదితర వాటిలో పోటీలు నిర్వహించారు. తోలుత భారీగా తరలివచ్చిన విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి గౌరవవందనం స్వీకరించి క్రీడాజ్యోతిని వెలిగించి,శాంతి కపోతాలనుఎగురవేశారు.ఈ కార్యక్రమంలో విదా్యసంస్థల డీన్స్ రామాంజనేయులు రెడ్డి, సుధారాణి, రామ్‌గోపాల్‌రెడ్డి, టి.జ్యోతి, రమేష్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు

రైల్వే సమస్యలపై కేంద్రమంత్రితో ఎంపీ వేమిరెడ్డి భేటీ

పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలపై వినతి

బిట్రగుంట రైల్వే అభివృద్ధిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి

నెల్లూరు రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త నెల్లూరు జిల్లాలో రైల్వే పరంగా ఉన్న పలు సమస్యలను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్వని వైష్ణవ్ దృష్టికి తీసుకువెళ్లారు. మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రిని ఎంపీ వేమిరెడ్డి కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ఆయనతో చర్చించారు. జిల్లాలో లెవెల్ క్రాసింగ్‌లను తొలగించడంలో భాగంగా, కావలి యార్డ్, వేదాయపాళెం, అల్లూరు రోడ్డు, వెంకటాచలం, గూడూరు, పడుగుపాడు, తెట్టు ఉలవపాడు, వెంకటేశ్వరపాలెం మొదలైన వాటిలో 11 లెవెల్ క్రాసింగ్ లను రైల్వే శాఖ గుర్తించిందన్నారు. వీటిపై ఆర్వోబి, లేదా ఆర్‌యూబిలను ఏర్పాటు చేయాల్సి ఉండగా.. కావలి యార్డు, తెట్టుఉలవపాడులో మాత్రమే పనులు నత్తనడకన సాగుతుండగా, మరికొన్ని నిర్మాణ దశకు చేరుకోలేదని కేంద్రమంత్రికి వివరించారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, మిగిలిన ప్రాజెక్టుల పరిశీలన, అలైన్‌మెంట్ ప్లాన్, టెండరింగ్ మొదలైన వాటికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. నడికుడి శ్రీ కాళహస్తి పనులు వేగవంతం చేయండి.. రూ.2,333 కోట్ల బడ్జెట్‌తో 309 కిలోమీటర్ల పొడవున ఏర్పాటు కానున్న నడికుడి శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైను పనులు నత్తనడకన సాగుతున్నాయని, పనులను వేగవంతం చేయాలని ఎంపీ వేమిరెడ్డి తెలిపారు. కేంద్రమంత్రిని కోరారు. ఇప్పటివరకు కొత్త పిడుగురాళ్ల నుంచి శావల్యాపురం, గుండ్లకమ్మ దర్శి మధ్య నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ మధ్య కేవలం 74 కిలోమీటర్ల మేర పనులు మాత్రమే పూర్తయ్యాయన్నారు. 235 కిలోమీటర్ల పొడవున బ్యాలెన్స్ లైన్ వేయాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర

వైభవంగా పల్లకి సేవ

కోవూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మార్గశిర మంగళవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలను అభిషేక కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.

దగదర్తి గ్రామంలో రెవెన్యూ సదస్సు

దగదర్తి డిసెంబర్ 10 ప్రభాతవార్త దగదర్తి మండల ప్రాంతమైన దగదర్తి గ్రామంలో ఈరోజు మంగళవారం నాడు రెవెన్యూ సదస్సు జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి మరియు ఉప ముఖ్యం కార్యనిర్వాహణాధికారి జి మోహన్ పాల్గొన్నారు రైతుల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు రైతులకి అవసరమైన అడంగల్ నుంచి విస్తరణ పట్టాదారుని పాస్ బుక్ రిప్లేస్మెంట్ కొరకు రైతులకు అవసరమైన వాటి గురించి అర్జీలు ఇచ్చినారు మండల ప్రత్యేక అధికారి జి మోహన్ మాట్లాడుతూ ఈ సదస్సు నిర్వహించడం వల్ల మండలం అభివృద్ధికి ఉపయోగపడుతుందని చెప్పినారు ఈ అవకాశం రైతులు ఉపయోగించుకోవాల్సిందిగా కోరినారు ఈ కార్యక్రమానికి మండల తాసిల్దారు పి కృష్ణ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఏ శివ మండల సర్వేర్ ఎస్.కె రబియా సచివాలయ సర్వేర్ నగేష్ సర్పంచ్ సీనయ్య రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు

బాల్య వివాహాలపై అవగాహన పెంచాలి

కోవూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు బాల్య వివాహాలు చేపడం వలన వచ్చే నష్టాలను గురించి వారిలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా పొదుపు గ్రూపు అధ్యక్షులు సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వెలుగు సీసీ రాము తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో మంగళవారం పొదుపు మహిళలతో క్యాండిల్స్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికకు పెళ్లి వయస్సు వచ్చిన తర్వాత మాత్రమే వివాహం చేయాలన్నారు. అట్లు కాక బాల్య వివాహాలు చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పొదుపు గ్రూపు సభ్యులు తప్పనిసరిగా అక్షరాస్యులు కావాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు వారికి సంబంధించిన ప్రాథమిక హక్కులు, తదితర అంశాలపై అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ బంధం వీవోఏ జయ, పొదుపు గ్రూపు సభ్యులు ఉన్నారు.

అల్లూరులో మానవ హక్కుల దినోత్సవం

అల్లూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త: ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అల్లూరు కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపము నందు మంగళవారం మానవ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా స్పెషల్ కోర్టు జడ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవ హక్కుల గురించి తెలుసుకోవాలని రాజ్యాంగం మనకు కల్పించినటువంటి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. కావలి రూరల్ డి.ఎస్.పి శ్రీధర్ మానవ హక్కుల గురించి తెలియజేశారు. రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు ఎల్లు సాల్మన్ రాజు మాట్లాడుతూ మన హక్కులను ప్రశ్నించకపోతే బానిస బతుకులు బ్రతక వలసిందే అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రజినీకాంత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గున్నం చెన్నారావు పొంగులూరి సుధాకర్ మంద రవికుమార్ కందల గిరి దానం మాలాద్రి ఎస్కే జంషీర్ భాష తదితరులు పాల్గొన్నారు

ఎంతో వైభవంగా జరిగిన శ్రీశ్రీశ్రీ ప్రత్యంగిరాదేవీ సమేత వారాహిదేవి పూజ

కావలి, డిసెంబర్10 ప్రభాతవార్త : కావలి పట్టణ ముసునూరులోని హనుమత్క్షేత్ర ప్రాంగణంలో ఎంతో వైభవంగా శ్రీశ్రీశ్రీ ప్రత్యంగిరాదేవీసమేత వారాహిదేవీపూజ హోమకార్యక్రమాలు జరిగాయి. శ్రీ కృత్యప్రత్యంగిరా తాంత్రికపీఠం హైదరాబాద్ యల్‌బి నగర్ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కొమండూరి శేషాచార్యులు గురువర్యులు ఆధ్వర్యంలో పెద్దఎత్తున మంగళవారం హోమపూజలు జరిగాయి. ఈ నెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు తాంత్రికంలో ప్రత్యంగిరా వారాహిదేవీహోమాలు ఎంతో ఘనంగా జరిగాయి. ప్రత్యంగిరా వారాహిదేవీ మహిమాన్వితాన్ని భక్తులకు ఆయన తెలిపారు. సమస్యలను పరిష్కరించేశక్తి ప్రత్యంగిరా వారాహీదేవీకి మాత్రమే సాధ్యమవుతుందన్నారు. భక్తులు ఎక్కువగా పాల్గొన్నారు. వారందరిచేత హోమపూజలు చేయించారు. మనసులో ఉన్న కోర్కెలను హోమపూజల్లో అమ్మవారికి తెలియచేయాలన్నారు. దీంతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనింది. భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసి స్వామివారు ఆశీర్వదించారు. కావలి హనుమత్క్షేత్రం అర్చకులు వేదగిరి సూర్యనారాయణాచార్యులు, ఇంటూరి రమణయ్య, పొట్టిపాలెం సుధీర్‌లు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.బాలకృష్ణారెడ్డినగర్, కొత్తశివాలయం ప్రాంతాలలో మున్సిపల్ కమీషనర్

పలు ప్రాంతాల్ని పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

కావలి, డిసెంబర్10 ప్రభాతవార్త : కావలి మున్సిపాలిటీ పరిధిలోని బాలకృష్ణారెడ్డినగర్, కొత్తశివాలయం, ఇందిరమ్మ కాలనీలలో మంగళవారం కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ మున్సిపల్ సిబ్బందితో ఆ ప్రాంతాలను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడారు. సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలమేరకు ఈ ప్రాంతాలలోని సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. రోడ్లు, డ్రైనేజివ్యవస్థ వల్ల ఇబ్బదులను తెలుసుకున్నారు. ఈ ప్రాంతాలలో యుద్ధప్రాతిపదికన ఖచ్చా డ్రైన్లను, దెబ్బతిన్న రోడ్లను, గ్రావెల్‌తో రోడ్డు మరమ్మత్తులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

పుట్టినరోజున సేవలు చేయడం అభినందనీయం

కావలి రూరల్, డిసెంబర్10 ప్రభాతవార్త : కావలి రూరల్ పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న జె. అయోద్యకుమార్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకు ఒటున్న విద్యార్థులకు కావలి 1వపట్టణ ఎస్ఐ ఐ.సుమన్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చేతులమీదుగా నూతన వస్త్రాలను విద్యార్థులకు అందచేయడం జరిగింది. అలాగే ఇటీవల ఆనారోగ్యం కారణంగా నారాయణ హాస్పిటల్‌నందు చికిత్సపొంది ఇంటికివచ్చిన కావలి తుఫాన్‌నగర్‌వాసి షేక్.ఖాదర్‌బాషాకు మందుల ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయలను అందచేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడారు. కానిస్టేబుల్ అయోద్య గత 12 సంవత్సరాలుగా సంయుక్త సేవాసంస్థ సభ్యులుగా కొనసాగుతూ పేదలకు సేవలు అందించడం గొప్పవిషయమని తెలియచేశారు. అయోద్యకుమార్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నూతన వస్త్రాలు, అనారోగ్య బాధితుడికి 5 వేలరూపాయలు అందచేయడం తమకెంతో సంతోషంగా ఉందని తెలియచేశారు. పుట్టినరోజు పేదలకు సేవచేయడం అభినందనీయమని తెలియచేశారు. తానుకూడా సంయుక్తసేవాసంస్థ సభ్యులుగా చేరి పేదలకు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నానని త్వరలో ఈ సంస్థద్వారా పేదలకు సేవలందించడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్ఐ సుమన్‌ను, కానిస్టేబుళ్లు జె. అయోద్యకుమార్, రాధాకృష్ణలను సంస్థ దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్ అడిషన్ నుంచి యువతను కాపాడుదాం

నెల్లూరు రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త : ఏఐసిహెచ్ఆర్ అడ్వాన్స్డ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కౌన్సిలింగ్ అండ్ హ్యూమన్ రిలేషన్స్ ఆధ్వర్యమున డ్రగ్ అడిక్షన్ నుండి యువతను ఎలా కాపాడాలి అనే సూత్రములను దాదాపు 50 మంది బైబిల్ కాలేజ్ స్టూడెంట్స్ కు, పాస్టర్స్ కు ట్రైనింగ్ ఇవ్వబడినది. మాదకద్రవ్యాలు, మద్యం మత్తు, లైంగిక నేరాలు, జూదం, సిగరెట్లు, తిండిపోతుతనము లాంటి వ్యసనానికి బానిసై పోయిన యువత ను ఏ విధంగా బయటకు తీసుకొని రావలేనో ఏఐసిహెచ్ఆర్ డైరెక్టర్ చాలా ఉపయోగకరమైన సూత్రాలను చెప్పారు. ఈ సెమినార్ లో పీస్ ఆఫ్ హోప్ థియలాజికల్ కాలేజ్ స్టూడెంట్స్ పాల్గొన్నరు. ప్రొఫెసర్ పైనం. ప్రసాద్, ప్రొఫెసర్ సుందర్ రావు, ప్రొఫెసర్. నోవా , డాక్టర్ ఉషా, బ్రదర్ క్రాంతి పాల్గొన్నారు. అందరికీ సర్టిఫికెట్స్ ప్రొఫెసర్స్ ద్వారా ఇవ్వబడినది.

సంపత్ కుమార్ ని సన్మానించిన పి యం పి

నెల్లూరు డిసెంబర్ 10, ప్రభాతవార్తవైద్యం : సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రభూమిలో 30 సంవత్సరాలు విధులు నిర్వహించి, ప్రస్తుతం వైజాగ్ లో ఉంటున్న పి.సంపత్ కుమార్ కు శుక్రాచార్య యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ వచ్చిన సందర్భంగా మంగళవారం, బుజబుజనెల్లూరు పి.ఎం.పి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. డాక్టరేట్ తీసుకునేందుకు తిరుపతి వెళుతూ మార్గమధ్యంలో జిల్లా పిఎంపి కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. జ్యోతిష్యంలోని జన్మదినాలు, వివాహ సంబందాలపై డాక్టరేట్ రావడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. వాస్తు జ్యోతిష్యంలో ప్రస్తుతం సంపత్ కుమార్ ఉచిత సేవలందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి జన్ని రమణయ్య, పీ.హెచ్.పీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల చట్టాలపై అవగాహన ఉండాలి

నెల్లూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త : వైద్యం భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందాలంటే.. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ ఏపీ వర్కింగ్ చైర్మన్ ఎం .శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా, వ్యక్తిగత భద్రత జీవించే హక్కును కలిగి ఉండాలని, సమానత్వం, సౌభ్రాత్రుత్వం అనే నినాదంతో స్వేచ్ఛగా బతకాలనే ఉద్దేశంతో మానవహక్కుల దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. స్వేచ్ఛ గా జీవించే " హక్కు మన దేశంలో ప్రతి ఒక్కరికి ఉందని, వ్యక్తిగత స్వేచ్ఛను హరించడానికి ఎవరు ప్రయత్నించినా మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించాలన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా వ్యవహరించ రాదని, భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను తెలుసుకొని ప్రజలంతా స్వతంత్రంగా, ప్రశాంతంగా జీవించాలని అన్నారు. సమానత్వ హక్కు స్వాతంత్రపు హక్కు రాజ్యాంగ పరిహారపు హక్కు, విద్య హక్కుమత స్వాతంత్రపు హక్కు సమాచార హక్కు మొదలైన ఎన్నో హక్కుల చట్టాలను రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. మరి ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. మానవ హక్కులకు విగాథం కలిగిస్తే వారికి కఠిన శిక్షలు ఉంటాయని, మానవ హక్కులందరికి సమానంగా అందినప్పుడే ప్రపంచం శాంతితో సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, ఏపీ వైస్ స్టేట్ ప్రెసిడెంట్ చిలకా ప్రవీణ్ కుమార్, సుహాసిని, మల్లీ సతీష్ ,విద్య, రవికాంత్ మారం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలిస్తే కార్యక్రమంలో వరి మరియు ఉలవ పంటను మండల వ్యవసాయ అధికారి పరిశీలన

ఉదయగిరి డిసెంబర్ 10, ప్రభాతవార్త : ఉదయగిరి మండలంలోని శకునాలపల్లి మరియు క్రిష్ణంపల్లి గ్రామాలలో గల రైతు సేవా కేంద్రాలను ఉదయగిరి మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ సందర్శించి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా వరి పొలంలో ఆకు ముడత లేదా తెల్ల తెగులు గమనించి దాని నివారణపై క్లోరోఫైరీఫాస్ 500 లేదా మొనోక్రోటోపస్ 350 లేదా కార్ట్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయవలెను అని తెలియజేయడం జరిగింది. ఉలవ పంట నందు సస్యరక్షణ చర్యలు నిర్వహించి తగు సూచనలు సలహాలను రైతు సేవా కేంద్రాల గ్రామస్థాయి వ్యవసాయ అధికారులను కనుక్కోవాల్సిందిగా తెలియజేయడమైనది. ఉదయగిరి మండలంలోని ప్రతి రైతు వేసినటువంటి పంటను ఈ పంట నమోదు ద్వారా బుకింగ్ చేసుకోవాలని అలాగే వరి క్రాప్ ఇన్సూరెన్స్ ఈనెల 31 తేదీ చివరి తేదీగా మినము, పెసర ,బుడ్డ శనగలు, వేరుశనగ పంట వంటి పంటలకు మాత్రం ఈ నెల 15వ తేదీ చివరి తేదీగా తెలియజేయడమైనది. ఫెంగల్ తుఫాన్ కారణంగా పంట నష్టం జరిగిన రైతులు తమ వివరాలను ఈనెల 12వ తేదీ లోపు గ్రామస్థాయిలోని రైతు సేవ కేంద్రం లో గల అధికారులతో నమోదు చేపించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది అని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ తెలియజేయడం జరిగింది. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గ్రామస్థాయి వ్యవసాయ ఉద్యాన సహాయకులు ప్రజా ప్రతినిధులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

కొడవలూరు (విడవలూరు), డిసెంబర్ 10, ప్రభాతవార్త : మండలం మానెగుంటపాడు, ఆలూరుపాడు గ్రామాలకు సంబంధించి రెవెన్యూ సదస్సులు తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఇతర సమస్యలు కూడా గ్రామ సభలో పరిశీలన చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభకు ఫెంక్షన్, రేషన్ కార్డులు, భూములు సంబంధించి అర్జీలు స్వీకరించాం వీటిని పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీలత, ఆర్ఐ సునీల్, వీఆర్వో రమేష్, గ్రామ సర్వేయర్ హేమంత్, టిడిపి నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయత్వంతో ప్రణాలికను తయారు చేయాలి

విడవలూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు, మండల స్థాయి అధికారులకు గ్రామాల అభివృద్ధి కొరకు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో నగేష్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ సమన్వయత్వంగా పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకుంటూ అభివృద్ధి ప్రణాళికను తయారు చేయాలని తెలియజేశారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆదర్శంగా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకట రమణమ్మ, ఈవోపిఆర్ డి మస్తాన్ ఖాన్, పిఆర్ఏఈ శ్యామ్ సుందర్ రెడ్డి, వైద్యాధికారి విశ్వనాథ్ రెడ్డి, ఏవో వెంకట కృష్ణయ్య, ఏపీఎం వెంకమ్మ, పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం పార్టీ నాయకుడు శ్యామేల్ మృతి

కొడవలూరు (విడవలూరు), డిసెంబర్ 10, ప్రభాతవార్త : మండలం నార్త్ రాజుపాలెం గ్రామానికి చెందిన మండల సిపిఎం పార్టీ నాయకులు బట్టేపాటి శ్యామేల్ మంగళవారం మృతి(65) చెందాడు. ప్రేమ ఆప్యాయతగా ప్రజలందరినీ సమానత్వంగా కలుపు కునే తత్వం గల శ్యామేల్ లేని లోటు తీరనిది.ఆయన ఎన్నో ఏళ్ల నుండి పార్టీ కోసం పనిచేస్తూ ప్రజల అభిమాన పొందుతూ అందరిలో ఒకడిగా ఉండే నాయకుడు ఇక లేకపోవడంతో పార్టీలో నాయకులను కల్చివేసింది. కామ్రేడ్స్ ఘనంగా జోహార్లు తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి ముల్లం రమేష్, సిఐటియు దానాలు, మాదాల వెంకటేశ్వర్లు, మోహన్ రావు, వెంకమ్మ రాజు, మంది పాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరి చలపతిరావు, డాక్టర్ బాబురావు,తూర ప్రవీణ్ కుమార్, గోని దయాకర్ సంతాపం తెలిపారు.

రూ.160 చెల్లించి బీమా పొందండి ఏవో శ్రీలక్ష్మి

కొడవలూరు(విడవలూరు), డిసెంబర్ 10, ప్రభాతవార్త : మండలంలోని కొత్త వంగల్లు, యాల్లాయపాలెం గ్రామపంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వరిలో ఎరువుల వాడకం గురించి అవగాహన కల్పిస్తూ భాస్వరం ఎరువులను కేవలం దుక్కిలో మాత్రమే ఉపయోగించాలన్నారు. పై పాటుగా ఎక్కువ మొత్తంలో వేయడం వలన సుష్మ పోషక లోపాలు వచ్చే అవకాశం ఉన్నదని తెలియజేశారు. రైతులందరూ ఖచ్చితంగా వేసిన ప్రతి ఒక్క సెంటు భూమిని పంట నమోదు చేసుకోవాలని ఆదేశించారు. సాగు చేసే కౌలుదారులందరూ కూడా పంట బీమా ప్రీమియం ఎకరానికి 160 రూపాయల లెక్కన చెల్లించాలి అది ఈనెల వరకు మాత్రమే ఉంటుందన్నారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో నారుమళ్ళను పరిశీలన చేసి వరి నాటే ముందు వాడే ఎరువుల పై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఏఏ సిహెచ్.వంశీకృష్ణ, జి.ఉమా మహేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరించాలి జడ్పీసీఈవో విద్యారమ

కొడవలూరు (విడవలూరు), డిసెంబర్ 10, ప్రభాతవార్త : మండల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి సుస్థిర లక్ష్యాల మీద గ్రామ పంచాయతీ సర్పంచులకు, అధికారులకు శిక్షణ కార్యక్రమం జడ్పీ సీఈఓ విద్య రమా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, పంచాయతీలలో మౌలిక సదుపాయాలు, ప్రజలకు వైద్య ఆరోగ్యము, ఉపాధి వసతులు కల్పించడం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన సుస్థిర లక్ష్యాలను సాధించాలని దీనికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచిం చారు. అనంతరం ఎంపీడీవో వెంకట సుబ్బారావు మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయత్వం, ప్రణాళికలు తయారు చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది,మండల స్థాయి అధికారులు,శిక్షణ ట్రైనర్సు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయత్వంతో ప్రణాలికను తయారు చేయాలి

విడవలూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు, మండల స్థాయి అధికారులకు గ్రామాల అభివృద్ధి కొరకు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో నగేష్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ సమన్వయత్వంగా పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకుంటూ అభివృద్ధి ప్రణాళికను తయారు చేయాలని తెలియజేశారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆదర్శంగా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకట రమణమ్మ, ఈవోపిఆర్ డి మస్తాన్ ఖాన్, పిఆర్ఏఈ శ్యామ్ సుందర్ రెడ్డి, వైద్యాధికారి విశ్వనాథ్ రెడ్డి, ఏవో వెంకట కృష్ణయ్య, ఏపీఎం వెంకమ్మ, పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ గ్రామీణ పథకం సభలు

విడవలూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త : మండలం చౌకచర్ల, ముదివర్తి, దంపూరు గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్రామ పథకం గ్రామసభలు ఏపీవో ప్రేమ్ కుమార్, ఈసీ ఇంతియాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 2025 - 26 ఆర్థిక సంవత్సరం పనులు గుర్తించి పంచాయతీ ఆమోదం పొంది పరిచినట్లు తెలిపారు. రైతులతో పలు అంశాల పై ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఓగు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు, ముదివర్తి సర్పంచ్ విడవలూరు నిర్మలమ్మ, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, ఫీల్డ్ అసిస్టెంట్లు శులాం,అరుణ్, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ తల్లి గ్రామోత్సవం

విడవలూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త : మండల ముదివర్తి హరిజనవాడలో నూతనంగా పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి అమ్మవారికి అభిషేకాలు,అర్చనలు చేసి అర్చకుల చే విగ్రహ ప్రతిష్ట చేశారు. మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో గ్రామోత్సవం ఊరేగించడంతో భక్తులు అమ్మవారి దర్శనం కోసం అడుగడుగునా కర్పూర హారతులతో దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు.

జగన్ బొమ్మలు తొలగించి రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పాసుపుస్తకాలు మంత్రి ఆనంకు ఘన స్వాగతం పలికిన నేతలు

మర్రిపాడు డిసెంబర్ 10 ప్రభాతవార్త : గత ప్రభుత్వం తప్పుడు విధానాలతో రైతుల పాస్ పుస్తకాలపై ముద్రించిన జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మలను తొలగించి రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో నూతన పుస్తకాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయశాక మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం మర్రిపాడు మండలం పొంగూరు ఆత్మకూరు రూరల్ మండలం నాగులపాడు గ్రామాల్లో మంత్రి ఆనం ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు.రెవిన్యూ సదస్సులకు విశేష స్పందన లభిస్తుంది. అనంతరం మంత్రి ఆనం మాట్లాడుతు గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించి రైతులకు పూర్తి హక్కులు కల్పించడమే రెవిన్యూ సదస్సులు లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం వేలాది ఏకరాల భూ కుంభకోణాలకు పాలుపడి,భూరికార్డులు పేర్లు మార్చి రైతుల హక్కులను హరించేందుకు అప్రజల ఆస్తులను దోచుకునేందుకు తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చటాన్ని పూర్తిగా రద్దు చేశామన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామిని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఆనం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటి వరకు 153రెవిన్యూ సదస్సులను జిల్లా వ్యాప్తంగా 5 వందలకు పైగా పలు సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు మంత్రి చెప్పారు.మంత్రికి ఘన స్వాగతంమంత్రి హోదాలో తమ గ్రామాలకు వచ్చేసిన తమ అధినేత ఆనం రామనారాయణరెడ్డికి స్థానిక ప్రజాప్రతినిదులు నాయకులు ఘన స్వాగతం పలికారు.నాగులపాడులో అభివృద్ధి పనులకు శ్రీకారంనాగులపాడు సిసిరోడ్డు నిర్మాణాన్ని దాతల సాయంతో నిర్మించిన వాటర్‌ప్లాంట్‌ను మంత

నీటి యాజమాన్యంపై రైతులకు అవగాహన

సైదాపురం,డిసెంబర్ 10,ప్రభాతవార్త: మండల పరిధిలోని తురిమెర్ల తుమ్మల తలుపూరు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని హైమావతి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నెల్లూరు ఎడిఏ శ్రీనివాసులు పాల్గొని రైతులు వేసిన వరి పంటలను ఆయన సందర్శించి వరిలో నీటి యాజమాన్యం మీద రైతులకు అవగాహన కల్పించారు.ఫసల్ భీమా యోజన పథకం కింద భీమా అనేది పంటలకు వర్తిస్తుందని రైతు సోధరులు తప్పనిసరిగా వినియోగంచుకోవాలని అన్నారు.వరిలో జింక్ లోప నివారణను రైతులు గుర్తించాలని తెలిపారు.ముఖ్యంగా రైతులు విచక్షణా రహితంగా ఎరువులు పురుగు మందులు స్ప్రే చేయకూడదని ఆరోగ్య కరమైన పంటలు పండాలంటే పరిమిత ఎరువులను మాత్రమే చల్లుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రేవతి,మస్తాన్,శ్రీఖర్ రైతులు పాల్గొన్నారు.

నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

కోవూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద ప్రస్తుతం చేపడుతున్న మినీ గోకులాలు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి చేపట్టాలని ఈ సందర్భంగా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని రైతులకు సూచించారు. కోవూరు మండలం పడుగుపాడు, తదితర ప్రాంతాల్లో నిర్మాణం చేపడుతున్న మినీ గోకులాలను మంగళవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మినీ గోకులాలను రైతులకు ఎంతగానో ఉపయోగపడాయని, వాటిని వారు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో నిర్మించుకోవాలని ఈసందర్భంగా ఆమె రైతులకు సూచించారు. అనంతరం వైకేఆర్అండ్కే డిగ్రీ కళాశాలలో జరిగిన సిమెంట్ రోడ్డు నిర్మాణాలను కూడా ఆమె పరిశీలించారు. నిర్మాణం చేపట్టిన 21 రోజుల వరకు తప్పనిసరిగా నీటితో క్యూరింగ్ చేసేలా సంబంధిత పనులు పొందిన ఏజెన్సీలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతరం అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హైడెన్సిటీ మొక్కల ప్రాంగణాన్ని కూడా ఆమె పరిశీలించి డ్వామా ఏపీవో సుబ్బారావుకు పలు సూచనలు చేశారు.

పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త : పంటల బీమా పథకం ద్వారా రైతులు లబ్ది పొందాలంటే ఎకరాకు 168 రూపాయలు ప్రీమియంను మీసేవలో గానీ, పోస్టాఫీసులో గానీ చెల్లించాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తెలిపారు. కోవూరు మండలం చెర్లోపాలెం, పడుగుపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం మండలంలో వరినాట్లు జరుగుతున్నాయని, బీపీటీ 5204 ముదురు నార్లు వేసే రైతులు ఒక దుబ్బకు 6 లేక 7 మొక్కలు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. నాట్లు పైపైన నాటితే పిలకలు ఎక్కువగా పెడతాయన్నారు. నారుమడిలో మోము పిప్పి ఆకు ముడత ఉన్నట్లయితే వేప నూనెను 5 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. వరిలో జింక్ లోపం కానవస్తే రైతులు జింక్ సల్ఫేటును పిచికారి చేసుకోవాలన్నారు. నాటిన వరిలో యూరియా కలుపు మందులు గుళికలు వేయనప్పుడు, నీరు చాలా తక్కువగా ఉన్నప్పుడు భూమిలో వేసిన ఎరువులు , గుళికలు పూర్తిగా పైరు వినియోగించుకుని మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. కుదుపులు నివారణకు కార్బోఫిరాన్ గుళికలు ఎకరాకు 10 కిలోలు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నారాయణ, మౌనిక, రైతులు ఉన్నారు.

బోగోలు లో రెవెన్యూ సదస్సు

బిట్రగుంట డిసెంబరు 10 ప్రభాతవార్త : మండల కేంద్రమైన బోగోలు గ్రామ పంచాయతీ కార్యాలయం లో మంగళవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈసదస్సు లో 40కి పైగా భూములకు సంబందించి అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ సురేష్ కుమార్ చెప్పారు. వచ్చిన అర్జీలను ఆన్లైన్ చేసి త్వరితగతిన పరిష్కరించునున్నట్లు ఆయన తెలిపారు.

యూనియన్ బ్యాంకులో సిబ్బంది లేక ఇబ్బంది

బిట్రగుంట డిసెంబరు 10 ప్రభాతవార్త: మండల కేంద్రమైన బోగోలులోని యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియాలో తగినంత సిబ్బంది లేకపోవటం తో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకు లో ఖాతాదారులు గంటల కొద్ది లావాదేవీలు కోసం ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృదులు, వికలాంగులు వేచి ఉండలేక అసహనం వ్యక్తంచేస్తున్నారు. గ్యాస్ నగదు బదిలీ, పొదుపు, రైల్వే, రాష్ట్రప్రభుత్వపెన్షన్ దారులు, వ్యాపారస్తులు తమలావాదేవీలకోసం సూదుర గ్రామాల నుంచి వస్తూ ఉంటారు. ఇకనైనా ఉన్నతఅధికారులు స్పందించి తగినంత సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.

పంటల బీమాను సద్వినియోగం చేసుకోండి

కలిగిరి, డిసెంబర్10 ప్రభాతవార్త : రైతు సోదరులకు ప్రభుత్వం కల్పించే పంటల భీమా పథకాలను సద్వినియోగం చేసుకొని రైతన్నలుహాయిగా పంటలు పండించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి పుట్టా సత్యవాణి తెలిపారు. మంగళవారం కలిగిరి మండలంలోని పలుగ్రామాలకు వెళ్లిన జిల్లా అధికారి అక్కడి రైతులతో కలసి మాట్లాడారు. ఈసందర్భంగా ఈ సంవత్సరం రైతన్నలు సాగు చేసేపంటలువాటి వివరాలు, సాదక బాదకాలగురించి అడిగి తెలుసుకున్నారు.దీనితో రైతులు ఈసంవత్సరం అధికంగా మినుము,వరి, మిరప పంటలు వేయడం జరిగిందని త్వరలో వేరుశనగ, శనగపంటలు సాగుచేయడం జరుగుతుందన్నారు. కర్చులు అధికంగా పెరిగి రైతులు ఇబ్బందులను అధికారి దృష్టికి తెచ్చారు.మండలంలోని చిన్న అన్నలూరు, తూర్పుదూబగుంట గ్రామాలలో రైతులతో మాట్లాడిన సత్యవాణి వరి, వేరుశనగ,మినుము,పెసర, శనగపంటలు సాగుచేసేరైతులు తప్పనిసరిగా పంటల భీమా చేయించుకోవాలన్నారు.ఎకరాకు వరికి రు.168లు,మినుము ఎకరాకు రు.38లు,పెసరుకు రు.36లు,వేరుశనగపంటకు రు.60లు వంతున చెల్లించి పంటలభీమా చేయించుకోవాలన్నారు.వరి పంటకు గడువు ఈనెలాఖరువరకు ఉన్నా మిగిలిన పంటలకు యీనెల 15లోగా భీమా చెల్లించాలన్నారు.పంటలసాగు చేసేరైతులు వి.ఎఎ,విహెచ్ఎ,వియస్ఎల దృవీకరణ పత్రములతోపాటు ఆదార్కార్డు జెరాక్స్, పొలంపాసుపుస్తకం జెరాక్స్బ్యాంకు కాతాజెరాకన్సలతో మీ సేవాకేంద్రాలలో భీఆమా చేయించుకోవాలని తెలిపారు.అనంతరం సాగులోని మినుము పంటలనుపరిశీలించి రైతులకు తగుజాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వింజమూరు ఎడిఎ రామిరెడ్డి,డిఎఓ, ఎడిఎలు నర్సోజీరావు,శేషగిరిరావు కలిగిరి మండల ఏఓ సురే0ష్బాబు, విఎఎలు , రైతులు పాల్గొన్నారు.

సింగపేటలో రెవెన్యూ సదస్సు

అల్లూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త: అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని సింగపేటలో మంగళవారం తాసిల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైతుల నుండి అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా తాసిల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో ప్రధానంగా రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత అంశాలు సర్వే సమస్యలు రైతుల నుండి అర్జీలు స్వీకరించి సమస్య ఎప్పటిలోగా పరిష్కారం చేయగలమో రసీదు ఇవ్వటం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బండి అమర్ రెడ్డి. అలగర రమణయ్య. రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

చంద్రబాబును విమర్శించే హక్కు సాయిరెడ్డికి ఉందా ..?

వలేటివారిపాలెం డిశంబరు 10, ప్రభాతవార్త :ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి వైసీపీనాయకుడు సాయిరెడ్డికి ఉందా...? అని టీడీపీ సీనియర్ నేత పొడపాటి నరసింహం ప్రశ్నించారు.రాజ్యసభసభ్యుడి స్థాయిలో ఉన్న సాయిరెడ్డి అసంబద్ధ ప్రేలాపనలు చేయడం సహేతుమేనా..? అని ఆయన నిల దీశారు.మంగళవారం ఆయన బడేవారి పాలెంలో పాత్రికేయులుతో మాట్లాడుతూ ఇటీ వల సాయిరెడ్డి ముఖ్యమంత్రి చంద్ర బాబును ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిస్థాయికి తగరని వాఖ్యానించడం హాసా స్పదంగా ఉందన్నారు. 40ఏళ్ల ఆయనాజకీయజీవితంలో సుదీర్ఘకాలం ముఖ్య మంత్రిగానూ, ప్రతిపక్షనేతగానూ పనిచేసి చరిత్రలో నిలిచిపోయిన విషయం ఒక రాజ్యసభ సభ్యుడిగా నీకు తెలియదా అని ప్రశ్నించారు. ఎంతో మంది బడుగు బలహీనవర్గాలకు రాజకీయపదవులు ద్వారా రాజకీయజీవితాన్ని ప్రసాదించిన చంద్రబాబుని విమర్శించడం దెయ్యాల వేదాలు వల్లించినట్లుగా ఉందని ఆయన విమర్శించారు.నేషనల్ ప్రంట్ కన్వీనర్గా పనిచేసి దేశానికి రాష్ట్రపతి,ప్రధాన మంత్రి,లోకసభస్పీకరు తదితర ఉన్నత పదవుల ఎంపికలో కీలకపాత్రపోషించి ఈ దేశపుటల్లో నిలిచిపోయిన చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు నీకుందా సాయిరెడ్డీ అని వ్యాఖ్యానించారు. ప్రపంచదేశాలు సైతం ఆయన నాయకత్వాన్ని ఆహ్వానిస్తున్న సంగతి నీతలకెక్కడం లేదా అని అన్నారు.కందుకూరు పట్టణంలో సుమారు రూ.15కోట్లుతో నిర్మిస్తున్న సుప్రసిద్ధ శ్రీశ్రీ అంకమ్మతల్లి దేవాలయాన్ని దర్శించిన సందర్భంలో ఆలయ నిర్మాణానికి సుమారు రూ.40లక్షలు విరాళంను పత్రికాముఖ ంగా ప్రకటించి ముఖ ం చాటేసిన ఘనుడివి నీవు కాదా అన్నారు. నీ సహచరుడు బుర్రా మధుసూధనరావు ఆలయనిర్మాణానికి సహకరించినప్పటికిని నీవు దాట వేయడం నీ సంస్కృతికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా చంద్రబాబుపై అసంబద్ధ విమర్శలు మానుకోవాలని ఆయన సూచించారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన

వరికుంటపాడు,డిసెంబర్10,ప్రభాతవార్త : ప్రతి రైతు పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి వి.రవికుమార్ అన్నారు.మంగళవారం మండలంలోని తోటలచెరువుపల్లి,జి.కొండారెడ్డిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యాక్రమాన్ని నిర్వహించి రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెంగల్ తుఫాన్ వలన రైతులు కోత దశలో ఉన్న తమ పంటలను 33 శాతం కన్నా ఎక్కువ దెబ్బతిన్నట్లయితే ఆ పంటల వివరాలను గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా 12 వ తేది లోపు వివరాలను అందజేయాలన్నారు.ఈ సందర్భంగా ఉద్యాన అధికారి జయశ్రీ మాట్లాడుతూ వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం క్రింద మామిడి పంటకు ఎకరానికి 2250 రూపాయలు ప్రీమియం చెల్లించి నమోదు చేసుకుంటే 45 వేల రూపాయల భీమా వర్తిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమములో విఎఎ శ్రీకాంత్,రైతులు పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

నెల్లూరు డిసెంబర్ 10, ప్రభాతవార్త: వైద్యం ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడం నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ సెక్షన్ లో జెవిఆర్ కాలనీలో వోల్టేజ్ ఉండడంతో 100కె.వి. నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. అశోక్ తెలిపారు. ఐ.ఈ.సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ నారాయణ సిబ్బందితో దగ్గరుండి పనులను చేయించాడు.సుమారు 6 లక్షల రూపాయలతో సంస్థే ఈ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే అదనపు(ఇంప్రూవ్మెంట్) ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేసిన సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ కి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు

పొలం పిలుస్తాంది కార్యాక్రమంతో రైతులకు అవగాహన

సీతారామపురం డిసెంబర్ 10 ప్రభాతవార్త : సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి,చిన్ననాగంపల్లి, గ్రామాలలో పొలం పిలుస్తాంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి టి.చెన్నారెడ్డి నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతు పబ్బులేటిపల్లి గ్రామంలో ప్రస్తుతం రైతులు వరినాట్లు వేయుచున్నారని వరి నారును కట్టలుగా కట్టి ఆకుల చివర తుంచి నాటినచో కాండం తొలుచుపురుగును నివారించవచ్చునని అన్నారు.అనంతరం ఫంగల్ తుఫాన్ వలన దెబ్బతిన్న వరి పంటను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతుల జాబితాను తయారు చేసి పై అధికారులకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఇఒ సాంబశివయ్య, మార్కెట్ యార్డు అసిస్టెంట్ చిరంజీవి, విఏఏ లక్ష్మీనారాయణ,రైతులు పాల్గొన్నారు.

సమస్యలు సకాలంలో పరిష్కరించండి : సబ్ కలెక్టర్

వలేటివారిపాలెం డిశంబరు 10, ప్రభాతవార్త : రెవిన్యూ సమస్యలును సకాలంలో పరిష్కరించాలని కందుకూరు సబ్కలెక్టర్ తిరుమణిశ్రీపూజ అధికారులను ఆదేశించారు.మంగళవారం మండలంలోని అయ్య వారిపల్లె,చుండి గ్రామాల్లో తహసిల్దార్ అబ్దుల్ హమీద్ అధ్యక్షతన రెవిన్యూ సదస్సులు జరిగాయి. అయ్యవారిపల్లె సదస్సులో జరిగిన కార్యక్రమంలో సబ్కలెక్టర్ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు.పాస్పుస్తకాలు సకాలంలో అందకపోవడం,తాజా భూవివరాలు సకాలంలో ఆన్లైన్లో నమోదు కాకపోవడం తదితర సమస్యలపై పలువురు రైతులు అర్జీలు ఇచ్చారు.సర్వేనంబరు 4లోని ఆక్రమణలపై ఇటీవల వెలుగులోకి వచ్చిన పలు అభియోగాలుపై ఆమె సంబందిత అధికారులను వివరణ కోరగా కోర్టులో ఉందనిదాటవేశారు.మాలకొండస్వామికి,వలేటివారిపాలెం శ్రీ రామలింగేశ్వరస్వామివార్లకు గల ఆలయ భూములకు ఈ-పాస్బుక్లు ఇవ్వాలని ఆయా ఆలయాల ప్రతినిధులు వెంకటేశ్వరరావు, పావనిలు తహసిల్దార్కు వినతిపత్రంలు అందచేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ డేగా బుజ్జి వెంకటేశ్వర్లు, పారెస్ట్ బీట్ ఆఫీసర్ శేషుబాబు, దేవాదాయశాఖ సిబ్బందివెంకటేశ్వరరావు,కోటేశ్వరరావు,పావని ఆర్ఐ ప్రసాద్,రెవిన్యూ సిబ్బంది నారాయణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

చిన్నవయసునుండే మానవ హక్కులపై అవగాహన కల్పించుకోవాలి

కావలిరూరల్, డిసెంబర్10 ప్రభాతవార్త : విద్యార్థులు చిన్నవయసునుండే మానవహక్కులపై అవగాహన కల్పించుకోవాలని డాక్టర్ రామ్సెంటర్ ఛైర్మన్ మనోహర్రెడ్డి, డైరక్టర్ తాతిరెడ్డి, విశ్వోదయ బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారకానాథ్ చౌదరి తెలియచేశారు. అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం డాక్టర్ రామ్సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి విశ్వోదయ బాలుర ఉన్నతపాఠశాలనందు అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడారు. మానవ హక్కులపై అవగాహన కల్పించడంతోపాటు చిన్నవయసునుండే విద్యార్థులు మానవత్వం, న్యాయం, మానవ విలువలను అదే విధంగా జీవించే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ మరియు భద్రత, చట్టం ముందు సమానత్వం కలిగి ఉండాలని తెలియచేశారు. రాజకీయ హక్కులతోపాటు ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక హక్కులు తెలుపుతూ జాతి, వర్ణ, లింగ, కుల, మత ఇతరకారణాలతో వివక్షలేని జీవితం కలిగి ఉండాలని కోరారు. చిత్రహింసలు, క్రూరత్వం, వెట్టిచాకిరి, బాలకార్మిక వ్యవస్థ, బానిసత్వంవంటి దురాచారాలనుంచి రక్షణ, నిర్బంధంలేని జీవనవిధానం ఉండాలని ప్రపంచ మానవాళికి మానవహక్కులే భవిష్యత్తుకు పునాదులని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భార్యను హత్యచేసిన భర్త కట్టా మస్తాన్ అరెస్ట్
కావలి డిఎస్పీ పి.శ్రీధర్

కావలి, డిసెంబర్10 ప్రభాతవార్త : భార్యను దారుణంగా హత్యచేసిన భర్త కట్టా మస్తాన్ను ఉదయగిరి పోలీసులు అరెస్ట్చేశారు. ఈ సందర్భంగా కావలి డిఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ పి.శ్రీధర్ ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఉదయగిరికి చెందిన కట్టా మస్తాన్కు మూడు సంవత్సరాలక్రితం ఉదయగిరి ఎస్టీకాలనీకి చెందిన గాలేటి ఇందిరతో వివాహమైందని తెలిపారు. వారికి రెండు సంవత్సరాల వయసుగల మగపిల్లవాడు రాణా ఉన్నాడని తెలిపారు. కట్టామస్తాన్ తాగుడుకు అలవాటుపడి భార్యతో నిత్యం గొడవపడుతుండేవాడని తెలిపారు. గొడవపడినపుడల్లా కట్టా ఇందిర తల్లి నివాసానికి వెళ్లేదన్నారు. ఈ నేపథ్యంలో మూడు నెలల క్రితం భార్య, భర్తలిద్దరికీ గొడవ జరిగిందని తెలిపారు. భార్య ఇందిరను కొట్టి ఇంట్లోనుంచి వెళ్లిపొమ్మని చెప్పాడన్నారు. బిడ్డను తీసుకుని ఆమె తన తల్లిఇంటికి వెళ్లిందని చెప్పారు. కాపురానికి రమన్నా భార్య రాకపోవడంతో భార్యను చంపివేయాలని భర్త నిర్ణయించుకున్నాడని తెలిపారు. ఈ నెల 3వ తేది భార్యదగ్గరకు వెళ్లడం ఆమె లేకపోతే కుమారుడిని ఇంటికి తీసుకుపోవడం అత్త అడ్డుపడి వారించినా వినకుండా వెళ్లడం జరిగిందన్నారు. ఈలోగా భార్య ఇందిర రావడం జరిగిన విషయాలు తెలుసుకుని పిల్లవాడికోసం భర్త దగ్గరకు వెళ్లిందన్నారు. అక్కడ ముందస్తుగా దాచుకున్న సూరకత్తి తీసుకుని ఆమెను హత్యచేశాడన్నారు. భర్త పారిపోవడంతో ఉదయగిరి పోలీసులు వలపన్ని దుత్తలూరు మండలం వెంకటంపేట గ్రామం గంగమ్మతల్లి దేవాలయంవద్ద అరెస్ట్ చేశారన్నారు. ముద్దాయిని అరెస్ట్ చేయడంలో సహకరించిన పోలీసుసిబ్బంది కె.ప్రసాద్, డి.చన్నయ్య, యన్.అనిల్, పి.సుబ్బయ్య, శ్రీనివాసులు, యం.గోవింద్, బి.పండరినాథ్లను కావలి డిఎస్పీ పి.శ్రీధర్ అభినందించారు. ఈ సమావేశంలో ఉదయగిరి సిఐ వెంకటరావు, ఒన్టౌన్ ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, టూటౌన్ ఎస్ఐ ఎ.శ్రీనులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై వీడని స్తబ్దత: అడ్రసులేని జాయింట్ సర్వే:

వలేటివారిపాలెం డిశంబరు 10, ప్రభాతవార్త : మాలకొండలో జాతీయ రహదారి పక్కన జరుగుతున్న ఆక్రమణలభూమిపై స్తబ్దత కొనసాగుతుంది.ఆ భూమి ఏ ప్రభుత్వ శాఖకుచెందినదనే విషయమై నిర్వహిస్తామన్న జాయింట్ సర్వే అడ్రసులేదు.దీంతో ఆక్రమణల భూమి ప్రభుత్వ శాఖదో తేల్చుకోలేని పరిస్థితిలో దేవాదాయ,అటవీశాఖలు ఉన్నాయి.స్థానిక అధికారులు పరిస్థితి ఇలా ఉండడం,ఉన్నతాధికారులు పట్టించుకోకపొవడంతో ఆక్రమణదారులకు అడ్డేలేకుండా పోయిందని పలువురు వాఖ్యానిస్తున్నారు. ఇటీవల మాలకొండలో జాతీయ రహదారి పక్కన జరుగుతున్న ఆక్రమణల విషయం వెలుగులోకి వచ్చిన విషయం పాఠకులకు విధితమే.అయినప్పటికిని దేవాదాయ, పారెస్టుశాఖలు ఆక్రమణల భూమి తమది కాదంటే తమదికాదని ఎవరూతొలుత పట్టించుకోలేదు.తదుపరి అటవీశాఖ రేంజర్ రామిరెడ్డి ఆదేశాలతో చుండి సెక్షన్ అధికారి సంఘటనాస్థలికి వెళ్లి ఆక్రమ ణదారులును మందలించారు.ఆక్రమణల ప్రాంతాన్ని జాయింట్ సర్వేచేయాలని స్థానిక తహసిల్దార్కి వినతి పత్రం అందచేశారు.మంగళవారం జరిగిన రెవిన్యూ సదస్సులో ఈ విషయమై క్లారిటీ వస్తుందని పలువురు అధికారులు బావించారు.ఈ మేరకు పారెస్టు, దేవాదాయశాఖాధికారులు సదస్సుకు హాజరైనప్పటికిని ఆ ఊసేలేక పోవడం గమనార్హం.దీంతో ఆక్రమణల భూమిపై స్తబ్దత కొనసాగుతూనేఉంది.

ఎన్ఆర్ఈజీఎస్ నిర్మాణాలకు నిధుల కొరత లేదు

కోవూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త : కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని.. ఎంపీడీవో శ్రీహరిరెడ్డితో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు సంబంధించిన పలు విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొత్తం మినీ గోకులాలు 1385 మంజూరు కాగా.. అందులో 1100 నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. వీటి నిర్మాణం చేపట్టే రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి చేపట్టాలనిఈ సందర్భంగ ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో ఈ పథకం కింద 985 సిమెంట్ రోడ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 24 పూర్తి కాగా మరో 300 క్యూరింగ్ దశలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం అకాల వర్షాలు, వరదల కారణంగా ఈ పథకం కింద చేపట్టే పనులు ఆలస్యం అయ్యాయన్నారు. ప్రతి వారం పనులు చేపట్టిన లబ్దిదారుల ఖాతాల్లో ఎప్పటికప్పుడు నిధులు మంజూరు అవుతున్నాయన్నారు. అదేవిధంగా త్వరలో జిల్లాలో 20 వేల ఇంకుడు గుంతలను నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. డ్వామా ఏపీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ పథకం కింద చేపట్టే పనుల్లో తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు ఉండేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

జలదంకిలో అక్రమ మద్యం నిర్వాహకులపై దాడులు

కావలి, డిసెంబర్10 ప్రభాతవార్త : కావలి డివిజన్లోని జలదంకిలో అక్రమ మద్యం నిర్వాహకులపై ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ శ్రీ నివాసులు ఆధ్వర్యంలో ఎస్ఐ దేవిక, పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నేలపతి వెంకమ్మవద్ద నుంచి 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అలాగే మోటుపల్లి కోటయ్యవద్ద ఉన్న 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అతనిని అదుపులోకి తీసుకున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై సమాచారం ఇవ్వాలని సిఐ ఎస్.శ్రీనివాసులు తెలిపారు.

నాగేంద్రబాబుకు మంత్రి వర్గంలో చోటు దక్కడ హర్షణీయం

బుచ్చి డిసెంబర్ 10 ప్రభాతవార్త బుచ్చి పట్టణంలోని స్థానిక జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మండల అధ్యక్షులు దేవూరి మాధవరావు ఆధ్వర్యంలో జనసైనికులు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగేంద్రబాబుకు మంత్రి వర్గంలో చోటు దక్కడంతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాదవ్ మాట్లాడుతు నాగేంద్రబాబు జనసేన పార్టీని తమ భుజాలపై వేసుకొని కష్టకాలంలో అండగా నిలిచారని ఆయనకు మంత్రి వర్గంలో చోటు దక్కడం హర్షణీయమని అన్నారు. ఆయన కృషికి కష్టానికి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబునాయుడు, జనసేనపార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గుర్తింపు నిచ్చి మంత్రి వర్గంలో చోటు నిచ్చారని అందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఉపాధ్యాక్షులు తుమ్మలప్రసాద్, కార్యదర్శి పట్టపు అభి, జనసైనికులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో గిరిజన బాలిక మృతి

చేజర్ల డిసెంబర్ 10 ప్రభాతవార్త చేజర్ల మండలం ఆదూరుపల్లి గ్రామంలో మంగళవారం 8 ఏళ్ల గిరిజన బాలిక ఆనారోగ్యంతో మృతి చెందింది. గత కొంతకాలం బ్రెయిన్ ట్యూమర్ కారణంలో అనారోగ్యంతో ఉన్న బాలిక వైద్యచికిత్స పొందుతోంది. వైద్య చికిత్స కోసం చెన్నైకి వెళ్ళాల్సి ఉంది. అయితే బాలిక పరిస్థితిని గమనించిన ఆదూరుపల్లిలోని ఓ పాస్టర్ ప్రార్థనలతో తాను బాగు చేస్తానని నమ్మించి నెలరోజులుపైగా చర్చిలో ఉంచుకున్నాడు. గత మూడు రోజులుగా ఎలాంటి ఆహారం ఇవ్వకుండా పస్తులు ఉండడంతో ఆబాలిక శుక్రవారం మృతి చెందినట్లు సమాచారం. అయితే ఈ ఉదంతంపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

తలుపూరుపాడులో రెవెన్యూ సదస్సు

సంగం డిసెంబర్ 10 ప్రభాతవార్త సంగం మండలం తలుపూరుపాడు గ్రామంలో తహసిల్దారు సోమ్లానా యక్ రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దారు మాట్లాడుతు ప్రజలు రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎటువంటి భూ సమస్యలు అయినా ఈ రెవిన్యూ సదస్సులో తెలుసుకోవచ్చునని అన్నారు. పలు భూ సమస్యలపై గ్రామ ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు షేక్ ఖాదర్‌బాషా, బాబు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కావలి నియోజకవర్గంలో బిజెపిపార్టీని బాగా బలోపేతం చేయాలి

కావలి, డిసెంబర్10 ప్రభాతవార్త కావలి నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీని బాగా బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి మధుకర్‌జి పిలుపునిచ్చారు. కావలిలో మంగళవారం సంఘటన పర్వ్‌లో భాగంగా బిజెపి అసెంబ్లీ నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగాపాల్గొని మాట్లాడారు. క్రియాశీల సభ్యత్వాలు, బూత్‌కమిటీల నిర్మాణం, కావలి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎస్.వంశీధర్‌రెడ్డి, రాష్ట్ర అధికారప్రతినిధి ఆర్‌డి విల్సన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, అంచిపాక కమల, నెల్లూరుజిల్లా ఇన్‌చార్జి వెంకయ్యనాయుడు, నెల్లూరుజిల్లా ఎన్నికల అధికారి భాస్కర్‌గౌడ్, కావలి అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింతా రంగారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి విజయ్‌కుమార్, బోగోలు మండల అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, కావలి రూరల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గోపిశెట్టి ప్రసాద్, పూనూరు మాధవిరెడ్డి, మందా కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కావలి బీదాలక్ష్మానందకు ఆత్మీయ జాతీయ సేవాపురస్కారం

కావలి, డిసెంబర్10 ప్రభాతవార్త కావలి డివిజన్‌లో గత 12 సంవత్సరాలనుండి సామాజిక సేవకుడిగా, జాతీయస్థాయిలో విశేషసేవలందిస్తున్న లైవ్స్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు, ప్రముఖ రక్తదానచైతన్యకర్త, ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటి కావలిశాఖ సెర్వ్ కన్వీనర్, బిట్రగుంట గ్రామసర్వేయర్‌గా పనిచేస్తున్న బీదాలక్ష్మానందకు ఆత్మీయ జాతీయ సేవాపురస్కారం దక్కింది. అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవ వేడుకల్లో భాగంగా హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ కాకినాడ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొడ్డుపాటి దాసు చేతుల మీదుగా మంగళవారం కాకినాడ పట్టణంలోని డీకన్వెన్‌షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సేవాపురస్కారాన్ని అందచేశారు. పురస్కారగ్రహీత లక్ష్మానంద మాట్లాడుతూ జాతీయస్థాయిలో స్వచ్ఛందసేవ చేస్తున్న తనకు జాతీయస్థాయిలో ఆత్మీయపురస్కారం అందచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డును సంస్థలోని ప్రతిఒక్క సభ్యులకు అంకితమిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా ఆర్చరీ జట్ల ఎంపికలు

నెల్లూరు, డిసెంబరు10 ప్రభాతవార్త-విద్య ఈనెల 23నుండి రాజమహేంద్రవరంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలబాలిక ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపికలను మంగళవారం జిల్లా అర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీహర్ష, పావురాల వేణు లు మాట్లాడుతు ఇండియన్ రౌండ్ బాలుర విభాగంలో వెంకట లోకేష్, సాత్విక్, ప్రసన్నకుమార్‌యాదవ్, హరిశ్రీకర్, చక్రీష్‌కుమార్ యాదవ్, నవదీప్‌లు ఎంపిక అయ్యారని, అలాగే బాలికల విభాగంలో ప్రీతి, దీత్యాచండిక, లాస్య, లియాఖాన్, సిరివెల్లి లు ఎంపిక కావటం జరిగిందన్నారు. అలాగే రికర్వ్ రౌండ్‌లో సాయి మౌర్య, అరుణీష్, జాత్యా, అక్షయ్‌మహదేవ్, రాజేష్, చరతి, కౌషిక్, బాలికల విభాగంలో నిప్పిలు ఎంపిక కావటం జరిగిందన్నారు. కాంఫౌండ్ రౌండ్‌లో బి.వికాష్ ఎంపికైయ్యారని, వీరందరూ రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదతరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ పౌరుల బాధ్యత

నెల్లూరు, డిసెంబరు10 ప్రభాతవార్త-విద్య మానవహక్కుల పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని ఇంటర్ బోరు ్డ ప్రాంతీయపర్యవేక్షణ అధికారి, డికే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదూరుశ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక డికే జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మూవన హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మా హక్కులు, మా భవిష్యత్ అనే అంశంపై ఈ ఏడాది మానవహక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1948లో ఐక్య రాజ్యసమితి ఆమోదించిన విశ్వమానవహక్కుల ప్రకటన లోని అన్నీ అంశాలను అములు అయ్యేలా చూడాలన్నారు. జాతి, వర్ణం, కులం, మతం, రాజకీయ వివక్షతలకు అతీతంగా చదువుకునే హక్కు, బావ వ్యక్తీకరణ హక్కుల అందరి ఉండాలన్నారు. విద్యార్థినులతో కలిసి మానవహారం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ అధికారులు కరుణకుమారి, ప్రసన్న, భారతి, లెక్చరర్స్ కృష్ణవేణి, శ్రీదేవీ వెంకట్రావు, శ్రీధర్, శివయ్య, సుధారాణి, సమత, విజయలక్ష్మి, కృష్ణతులసి, ప్రమీల, నిర్మల, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎండీ ని కలిసిన సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి

నెల్లూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త వైద్యం డీజీపీ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావుని మంగళవారం విజయవాడ లోని ఏపీ పోలీస్ హెడ్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందించి సన్మానించాడు. అనంతరం ఆర్టీసీ సమస్యలపై వారిరువు కాసేపు చర్చించుకున్నారు చర్చించటం జరిగింది.

పెన్షనర్స్‌డేను పురస్కరించుకుని క్రీడాపోటీలు

కావలిరూరల్, డిసెంబర్10 ప్రభాతవార్త కావలితాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఆల్‌ఇండియా పెన్షనర్స్‌డేను పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఉదయగిరిరోడ్డులోని మినీస్టేడియంలో పెన్షనర్లకు క్రీడాపోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడాపోటీలను పెన్షనర్స్ సంఘ అధ్యక్షులు ఆకుల రమణయ్య ప్రారంభించడం జరిగింది. ఈ క్రీడాపోటీల్లో 80మంది పెన్షనర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సంఘపక్షాన ఈ క్రీడలు ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని తెలియచేశారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఈ నెల 17వ తేదీ ఆల్‌ఇండియా పెన్షనర్స్ రోజున బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలియచేశారు. ఈ క్రీడలను సంఘం సభ్యురాలు విశ్రాంత ఫిజికల్ డైరక్టర్ కోటేశ్వరమ్మ నిర్వహించడం జరిగింది. సంఘం కార్యదర్శి దాచేపల్లి ఆదిశేషులు, సహఅధ్యక్షులు రవికుమార్, కోశాధికారి ఏవూరు వెంకయ్య, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

నాగబాబుకు రాష్ట్ర క్యాబినేట్‌లో చోటుకల్పించడం శుభసూచకం..!

కావలి, డిసెంబర్10 ప్రభాతవార్త జనసేనపార్టీ సీనియర్ నాయకులు కొణిదెల నాగబాబుకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించడం ఎంతైనా అభినందనీయమని, శుభసూచకమని జనసేనపార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్ తెలిపారు. కావలి రైల్వేరోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాగబాబుకు మంత్రిపదవి రావడంతో జనసైనికులలో ఆనందం పెల్లుబికి స్వీట్స్ పంచుకోవడం జరిగిందన్నారు. మంత్రివర్గంలో నాగబాబుకు చోటు కల్పించడంపట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌కు ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. జనసేనపార్టీలో పవన్‌కళ్యాణ్‌కు ఒక అన్నగా కాకుండా నాగబాబు ఒక జనసైనికుడిగా పనిచేసి కష్టాలలో, నష్టాలలో తోడుగా, అండగా నిలిచారన్నారు. అలానే పార్టీ టికెట్ల విషయంలో పార్టీకోసం త్యాగం చేయాలంటే మొట్టమొదటి వరుసలో తానే ఉంటానని ఆనాడు చెప్పినవ్యక్తి నాగబాబు అన్నారు. ఇంతవరకు ఏ పదవి ఆశించకుండా పార్టీకోసం, పార్టీ అభ్యున్నతికోసం పనిచేసిన నాయకుడు నాగబాబు అన్నారు. కొణిదెల నాగబాబు నెల్లూరులో అనేక సంవత్సరాలు ఉన్నారన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా గురించి పూర్తిగా తెలిసిన ఆయనకు మంత్రిపదవి ఇవ్వడం జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. జనసేనపార్టీలో క్రియాశీలకంగా పనిచేసే ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు నాగబాబు సత్సంబంధాలు ఉన్నాయన్నారు. ఆయనకు మంత్రిపదవి రావడం జనసైనికులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నాదెళ్ల మనోహర్‌లాగానే నాగబాబుకూడా మంత్రిగా మంచి గుర్తింపు తెచ్చు కుంటారన్నారు. జనసేనపార్టీ పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్, కావలి, బోగోలు, దగదర్తి మండలాల అధ్యక్షులు గుడిపల్లి వెంకయ్య, తిరుమలశెట్టి వెంకటేష్, వెంకటయాదవ్, పార్టీ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి సుధీర్, మస్తాన్, బాలు, జనసైనికులు, వీరమహిళలు లక్ష్మి, హెలెన్, పాల్గొన్నారు.

ఓటు హక్కుపై మరింత అవగాహన అవసరం

కోవూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ నిర్మలానంద బాబా తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని నేతాజీనగర్‌లో ఉన్న వైకేఆర్‌ండ్‌కే డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ఓటు హక్కు తదితర అవశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఓటు హక్కు కలిగిన యువత తప్పనిసరిగా ఓటు వేసేలా చూడాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఇంకా ఓటు హక్కు నమోదు చేసుకోకపోతే ప్రస్తుతం వారు నివశిస్తున్న ఇంటి పరిసరాల్లో ఉన్న బీఎల్‌వో దగ్గర తమ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన ఓటు హక్కుకు ఉన్న ప్రాముఖ్యత, తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ ప్రసాద్, అధ్యాపకులు ఉన్నారు.

చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలి

కోవూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త : ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు తప్పనిసరిగా చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని జిల్లా న్యాయమూర్తి కె. వాణి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయస్థానాలు, చట్టాల యొక్క ముఖ్య లక్ష్యం ప్రజా సంక్షేమం, మానవ హక్కుల పరిరక్షణే అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు క్యాంపస్‌లో ర్యాగింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య పరస్పర అవగాహన ఉండాలన్నారు. అదేవిధంగా కళాశాల క్యాంపస్‌లో విద్యాభ్యాసానికి అవసరమైన శాంతియుత, స్నేహపూరిత వాతావరణం ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ మానవహక్కుల చైర్మన్ ఎం. సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక శాస్త్ర విద్యార్థులు మానవహక్కులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో మానవహక్కుల అణచివేత జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యం పేరిట నియంతృత్వ ప్రభుత్వాలు మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు భారత రాజ్యాంగాన్ని సమగ్రంగా చదివి ప్రాథమిక హక్కుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, డిప్లమా విద్యార్థులు ఉన్నారు.

నగర జనసేన కార్యాలయంలో నేతల సంబరాలు

నెల్లూరు, డిసెంబరు10 ప్రభాతవార్త-విద్య జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మెగా బ్రదర్ కొణిదల నాగబాబు రాష్ట్ర క్యాబినెట్‌లోకి రాను న్న సందర్భంగా మంగళవారం జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆధ్వర్యంలో నగరంలో ని స్థానిక ఏసీనగర్‌లోని జనసేన పార్టీనగర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకుఉన్నారు. ఇందులోభాగంగా భారీ కేక్‌ను కట్‌చేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. అంనంతరం స్వీట్స్ పంచి పెట్టారు. సుజయ్‌బాబు మాట్లాడుతు తమ నేత నాగబాబును క్యాబినెట్‌లోకి తీసుకోవటం శుభపరిణామమన్నారు. సుపరిపాలన అందించేందుకు తమ నాగబాబును ఎంపిక చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. అబిమానులను , పార్టీ నేతలను, నాయకులను ఒకే తాటిపై నడిపించే వక్తి నాగబాబు అని ఆయన క్యాబినెట్‌లోకి రానుండటం మిక్కిలి సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని పదవులు అధిరోహించాలని కోరారు. చప్పిడి శ్రీనివాసులురెడ్డి, నాగరత్నం, షేక్ ఆలియా, మహేష్ శర్మ, అజయ్‌బాబు, శ్రీకాంత్, సుల్తాన్, బాషా, మనోజ్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

రీజనల్ పాలిటెక్ టెస్ట్ 2024 విజేతలకు సత్కారం



కోవూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త : గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వ హించారు. ఈ నెల 5, 6 తేదల్లో కావలిలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన రీజనల్ పాలిటెక్ టెస్ట్ 2024లో గీతాంజలి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు 13 ప్రాజెక్టులను ప్రదర్శించారు. వ్యర్థ పదార్థాల నుంచి విద్యుచ్ఛక్తిని తయారు చేసే ప్రాజెక్టుకు ప్రథమ బహుమతితో పాటు 25 వేల రూపాయలు నగదు బహుమతిని కూడా అందుకున్నారు. ఈ మేరకు కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మంగళవారం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. జనవరి 6,7 తేదల్లో రాష్ట్రస్థాయిలో జరగనున్న పాలిటెక్ టెస్ట్ 2024 మొత్తం నాలుగు ప్రాజెక్టులు ఎంపిక చేయడబడ్డాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. రానున్న రాష్ట్ర స్థాయి పాలిటెక్ టెస్ట్‌లో కూడా తమ కళాశాల ప్రాజెక్టులు ఇదే వరవడి కొనసాగించి తమ కళాశాల పేరు ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులురెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సూబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంద్రబాబు, తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్‌లో కారుణ్య నియామకాలు

నెల్లూరు అర్బన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ తదితర శాఖలలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చారు. ఇందులో భాగంగా ప్రణయ్‌కి జూనియర్ అసిస్టెంట్‌గా రెవెన్యూ శాఖలో వినీత్‌కు జూనియర్ అసిస్టెంట్‌గా రెవెన్యూ శాఖలో చినసుబ్బయ్య కు ఆఫీస్ సబార్డినేట్‌గా స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖలో పోస్టింగులు ఇచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్ రావు మంగళవారం కలెక్టరేట్‌లో వారికి నియామక పత్రాలు అందజే శారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు కలెక్టరేట్ పరిపాల నాధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి : తహశీల్దార్

వరికుంటపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త : మండలంలో నెలకొని ఉన్న రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహశీల్దార్ హేమంత్ కుమార్ అన్నారు. మండలంలోని గణేశ్వరాపురం, నారసింహాపురం గ్రామాల్లో మంగళవారం రెవిన్యూ సదస్సును నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు తహశీల్దార్ హేమంత్ కుమార్ స్వీకరించారు. ఈ సదస్సులో 81 అర్జీలు రాగా అందులో ఎక్కువగా తమకు భూములు లేవని ప్రభుత్వం ద్వారా భూములు అందించండి అంటూ వినతులు అందాయి. తహశీల్దార్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ అడంగల్‌లో పేర్లుమార్పు, ముటేషన్ , పాసు పుస్తకాలు, హద్దులు వంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే, పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో టిడిపి యువ నాయకులు పేరం సుధాకర్ రెడ్డి, ఆర్ఐ యశ్వంత్‌కుమార్, విఆర్వోలు ప్రసాద్, మనోహర్, సర్వేయర్ లు విష్ణు, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త : కోవూరులోని పెళ్లకూరు కాలనీ గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నిర్మలానంద బాబా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న ఈ గ్రామ రెవెన్యూ సదస్సులను ఆయా ప్రాంత రైతులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాల న్నారు. ముఖ్యంగా రైతులు తమ పొలాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పూర్తి వివరాలతో ఒక అర్జీని రెవెన్యూ సదస్సులో ఇస్తే వాటిని నిశితంగా పరిశీలించి అర్జీదారునికి తగు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఆయా గ్రామాల్లోని రైతులు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. రైతుల నుంచి 15 అర్జీలను స్వీకరించారు. ఆర్ఐ రాకేష్, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతులు ఉన్నారు.

తృటిలో తప్పిన ప్రమదం

కోవూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త : కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న ఎంపీపీ రూమ్‌లో ఆదివారం రాత్రి సీలింగ్ ఒక్కసారిగా ఊడిపడి పెద్ద శబ్దం వచ్చింది. ఈ నేపథ్యంలో నైట్ వాచ్‌మెన్ సుబ్బారావు ఆ గదిని వెళ్లి చూడగా రూమ్ సీలింగ్ ఇక్కసారిగా ఊడి కింద పడిపోయింది. రాత్రి వేళ కాబట్టి ప్రమాదం తప్పింది. అదే పగటి వేళల్లో ఈ సీలింగ్ ఊడి పడి ఉంటే ప్రమాదం జరిగి ఉండేదని అధికారులు భావిస్తున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు గోడ పూర్తిగా నెమ్మిచ్చి ఈ పరిస్థితి ఏర్పడిందని ఇంజనీరింగ్ అధికారులు పేర్కొన్నారు.

రోడ్లను అపరిశుభ్రం చేస్తున్న వ్యాపారులకు జరిమానా

-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: నగరంలోని వివిధ ప్రాంతాలలో రోడ్లపై వ్యర్థాలను వేస్తూ అపరిశుభ్రం చేస్తున్న వ్యాపారులను గుర్తించి జరిమానాలు విధిస్తున్నామని నెల్లూరునగరపాలక సంస్థఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య తెలియజేశారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక అపోలో హాస్పిటల్ జంక్షన్, ముత్తుకూరు రోడ్డు ప్రాంతాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ముత్తుకూరు రోడ్డులో వివిధ కూరగాయల దుకాణాల వద్ద టమాటాలు, ఇతర పాడైపోయిన వ్యర్థాలను రోడ్లపై వేసి ఉండటాన్ని గమనించిన డాక్టర్ వ్యాపారులకు జరిమానా విధించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను డాక్టర్ హెచ్చరించారు. స్థానిక సచివాలయ కార్యదర్శులతో మాట్లాడి వారి పరిధిలోని పారిశుద్ధ్య నిర్వహణ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 17/3 సచివాలయ పరిధిలోని పారిశుద్ధ కార్మికుల మస్టర్ అటెండెన్స్ ను ఆరోగ్యశాఖ అధికారి తనిఖీ చేశారు.

కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ పొందిన లబ్ది ఏంటి

**నెల్లూరు రూరల్,